క్రైమ్ మిర్రర్®

THE

Voice of Anti Corruption

హైదరాబాద్

6-11-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక:229

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

బిజెపి తెలంగాణ మిషన్!



2028 అసెంబ్లీ ఎన్నికల లక్ష్యం

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఖరారు

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు అభ్యర్థిని సైతం

2లో

తెలంగాణ పై ఫుల్ ఫోకస్ చేసింది భారతీయ జనతా పార్టీ. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాదయాత్ర చేశారు. ముఖ్య నేతలకు దిశా నిర్దేశం చేశారు. 2028 ఎన్నికల లక్ష్యంగా కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ముందుగా ముంచుకొస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు ఖైరతాబాద్ ఉప ఎన్నికల విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకుంది భారతీయ జనతా పార్టీ. అభ్యర్థులను ఖరారు చేసింది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండేళ్ల వ్యవధి మాత్రమే ఉండడంతో.. ఎంత మాత్రం ఉపేక్షించకూడదు అని.. మరింత దూకుడు పెంచాలని చూస్తోంది బిజెపి.

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఖరారు..

హైదరాబాద్– రంగారెడ్డి– మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా

- మిగతా 3వ పేజీలో

కొడంగల్‌కు రూ.9 వేల కోట్ల వరాలు..



మిగతా 2,లో

మూడు రోజుల పాటు సీఎం రేవంత్ పర్యటన!

నవంబర్ 7 నుంచి 9 వరకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

రూ.9,053 కోట్లతో 13 పనులకు శంకుస్థాపనలు.. రూ.46.08 కోట్ల భవనాలు ప్రారంభం

9న హకీంపేటలో భారీ రైతు సభ.. 10 జిల్లాల నుంచి 50 వేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు

హైదరాబాద్.: వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, రవాణా రంగాల్లో కొడంగల్ నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఒకేసారి భారీ సంఖ్యలో అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం



23న మళ్లీ మున్సిపల్ పోరు!

డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ ఎన్నికకు ఎస్ఈసి నోటిఫికేషన్

అందరి దృష్టి అనంతపురం కార్పొరేషన్ వైపే..

భాగ్యనగరంలో నీటి సంక్షోభం!

సమ్మెకు దిగిన ప్రైవేటు ట్యాంకర్ల అసోసియేషన్

వాటర్ మాఫియా పై హైడ్రా చర్యలే కారణం

ఒక్కసారిగా స్తంభించిన వాటర్ సరఫరా నెట్వర్క్


విలవిలలాడిపోతున్న అపార్ట్మెంట్ల ప్రజలు, ప్రైవేట్ హాస్టల్స్

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: హైడ్రా కేవలం భూ ఆక్రమణలు, కబ్జాల నియంత్రణకే పరిమితం కాలేదు. వాటర్ మాఫియా పై సైతం ఉక్కు పాదం మోపుతోంది. అయితే అదే ఇప్పుడు ప్రజలకు పెను సమస్యగా మారింది. మాదాపూర్ లోని సున్నం చెరువు పరిసరాల్లో..

మిగతా 2,లో



2లో



భాగ్యనగర ప్రయాణికులకు గుడ్ న్యూస్!

భారీగా తగ్గనున్న మెట్రో, ఆర్టీసీ పాస్ లు

రూ. 325 తో రోజంతా అన్ లిమిటెడ్ ప్రయాణం

రెండు యాజమాన్యాల సంయుక్త నిర్ణయం

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: భాగ్యనగర ప్రయాణికులకు గుడ్ న్యూస్. హైదరాబాద్ నగర ప్రయాణికులకు మెట్రో రైలు, ఆర్టీసీ యాజమాన్యాలు సంయుక్తంగా

మిగతా 2,లో



అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క..

అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!

వాస్తవ నిర్బంధ సమయం నుంచే 24 గంటల లెక్క

అధికారిక అరెస్టు నమోదు సమయం ప్రాతిపదిక కాదన్న సుప్రీం

ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని సూచన

గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ

అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సూచన

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్

ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన

ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ

పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ

రాహుల్ విదేశీ పర్యటనల వివరాలు వెల్లడించాలని డిమాండ్





మిగతా 3,లో

అగ్రరాజ్యంలో తెలుగు యువతి!

అమెరికా ఎన్నికల్లో సత్తా చాటిన హైదరాబాద్ యువతి

అతి చిన్న వయసులోనే సెనేటర్ గా నబిలా సయ్యద్

సోషల్ మీడియాలో అభినందనల వెల్లువ

పులివెందుల ఎర్రిపల్లెలో పెట్రోల్ బాంబులతో దాడులు..



మిగతా 2,లో

సీజేపీకి విదేశీ నిధులు..

దేశంలో అశాంతికి కుట్ర: కేంద్రం సంచలన ఆరోపణలు

సీజేపీకి విదేశీ శక్తుల నుంచి నిధులు వస్తున్నాయని మంత్రి జితేంద్ర సింగ్ ఆరోపణ

దేశంలో అశాంతి సృష్టించేందుకే ఈ నిధులని వ్యాఖ్య

నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై సీజేపీ నేతలకు పోలీసుల సమన్లు

కేంద్రం ఆరోపణలు నిరాధారమని కొట్టిపారేసిన కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే

ఆధారాలుంటే నిరూపించాలని కేంద్రానికి సవాల్



భాగ్యనగరంలో నీటి సంక్షోభం!

(మొదటి పేజీ తరువాయి)

నివాసాల ముసుగులో గుడ్డు చప్పుడు కాకుండా వందల సంఖ్యలో వేసిన అక్రమ బోర్లను, పైప్ లైన్ నెట్వర్క్ ను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ నేతృత్వంలో హైదరాబాద్ బృందాలు జెసిబి లతో కూల్చివేస్తున్నాయి. మరి కొన్నింటిని సీజ్ చేశాయి. దీంతో తమ వ్యాపారానికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటర్ ట్యాంకర్ల అసోసియేషన్ సమ్మెకు దిగింది. 36 గంటల పాటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు స్పష్టం చేసింది.

నగరంలో గందరగోళం..

భాగ్యనగరం వ్యాప్తంగా ప్రైవేట్ వాటర్ సరఫరా నెట్వర్క్ నిలిచిపోయింది. ట్యాంకర్ల యజమానులు ఆకస్మిక బంద్ పిలుపుతో నగరవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. నగర జనాభా అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో నీటిని అందించే శక్తి వాటర్ బోర్డుకు లేదు. మెజారిటీ గేటెడ్ కమ్యూనిటీలు, హై రైజ్ అపార్ట్మెంట్లు, హాస్టల్లు ప్రైవేటు ట్యాంకర్లపైనే ఆధారపడి బతుకుతున్నాయి. ఉదయం నుంచి వందల సంఖ్యలో పరుగులు తీసే ట్యాంకర్లు ఒక్కరోజు రోడ్డు ఎక్కకపోవడంతో అలజడి మొదలైంది. రోజు నాలుగు ఐదు ట్యాంకర్లు అవసరమయ్యే భారీ అపార్ట్మెంట్లలో ఒక్క ట్యాంకర్ కూడా రాకపోవడంతో నివాసితులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

హాస్టల్ విద్యార్థులకు దీపావళి సెలవులు..

నీటి సంక్షోభంతో భాగ్యనగరం ఒక్కసారిగా అల్లాడిపోయింది. ఈ సంక్షోభం అనేది కేవలం నివాస



ప్రాంతాలకే పరిమితం కాకుండా విద్యాసంస్థలు, కార్పొరేట్ హాస్టళ్ల పైన పడింది. హాస్టల్లో కనీస అవసరాలకు కూడా నీళ్లు దొరకని పరిస్థితి. కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులకు దీపావళి సెలవులు ఇచ్చి పంపించే సాయి. వాటర్ మాఫియా పై హైడ్రా తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు సహేతుకమే అయినా.. ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయకుండా ఉన్నఫలంగా బోర్లను నిలిపివేయడం సాధారణ పౌరులకు ఇబ్బందికరంగా మారింది. వాటర్ బోర్డు అధికారిక బుకింగ్స్ రోజురోజుకు పెరిగిపోతూ.. వెయిటింగ్ లిస్టులు మరింత పెరుగుతున్నాయి. ప్రజలు ప్రైవేట్ మాఫియాను ప్రాధేయ పడాల్సి వస్తోంది. చెరువులతో పాటు ప్రకృతి వనరులను కాపాడే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం చేస్తున్న నియంత్రణ చర్యలు మంచివే. కానీ లక్షలాదిమంది ఆధారపడిన నగర తాగునీటి సరఫరా వ్యవస్థ కుప్పకూలకుండా.. యుద్ధ ప్రాతిపదిక నా మున్సిపల్ యంత్రాంగం రంగంలోకి దిగి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోతే భాగ్యనగరంలో నీటి సంక్షోభం మరింత ముదరడం ఖాయం.

భాగ్యనగర ప్రయాణికులకు

గుడ్ న్యూస్!

తీపి కబురు అందించాయి. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతంలో మెట్రో రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ప్రవేశపెట్టిన ఉమ్మడి పాస్ ధరలను భారీగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రయాణికులపై అధిక భారం మోపుతున్న పాస్ ధరలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా.. ప్రజా రవాణా వ్యవస్థల వినియోగాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా రోజువారి ఉమ్మడి పాస్ ధరను 400 రూపాయల నుంచి 325 రూపాయలకు తగ్గించాలని.. నెలవారి పాస్ ధరను 8500 నుంచి 4 వేల రూపాయలు లేదా 4,500 రూపాయలకు తగ్గించేందుకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు సమాచారం.

పూర్తయిన చర్చలు..

ఈ ఉమ్మడి పాస్ ధరల తగ్గింపు పై ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి. మెట్రో రైలు తో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారుల మధ్య కీలక చర్చలు కూడా జరిగాయి. ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, మెట్రో రైలు సలహాదారు ఎన్ వి ఎస్ రెడ్డి ఈ అంశంపై చర్చించి ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. తుది నిర్ణయం కోసం నేడో, రేపు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తో వీరిద్దరూ సమావేశం కానున్నట్లు ఆర్టిసి వర్గాలు చెబుతున్నాయి. ఈ భేటీ అనంతరం పాస్ ల కొత్త ధరలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

దీపావళి నుంచి అమలు..

ఈ కొత్త నిర్ణయం దీపావళి నుంచి అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రయాణికులు ఒకే పాస్తో మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించేందుకు గత నెలలో ప్రభుత్వం ఉమ్మడి పాస్ విధానాన్ని ప్రారంభించింది. ప్రైవేటు వాహనాల వినియోగాన్ని తగ్గించి.. మెట్రో ఆర్టీసీ సేవలను సమన్వయం చేయడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ, కాలుష్యాన్ని తగ్గించాలన్నది ఈ విధానం వెనుక ప్రధాన ఉద్దేశం. అయితే ఈ ఉమ్మడి పాస్ ధరలు ఎక్కువగా ఉండడంతో ప్రజల నుంచి పెద్దగా స్పందన రాలేదు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, నిత్యం ప్రజా రవాణా పై ఆధారపడే మధ్యతరగతి ప్రయాణికులకు నెలవారి పాస్ ధర భారంగా మారింది. దీంతో వాటి ధరలను తగ్గించాలని ప్రజల నుంచి వచ్చాయి వినతులు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పున పరిశీలించాలని ఆదేశించింది.

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే

24 గంటల లెక్క..



అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది. త్రిపురలో ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు. సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది. అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం.. కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది. నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుకమైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

సీజేపీకి విదేశీ నిధులు..



(మొదటి పేజీ తరువాయి)

దేశంలో అశాంతిని రెచ్చగొట్టేందుకు 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ), దాని కీలక సభ్యులు విదేశీ లాభాపేక్ష లేని సంస్థలు, శత్రు నెట్‌వర్క్‌ల నుంచి అక్రమంగా నిధులు పొందుతున్నారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలతో దేశ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన జితేంద్ర సింగ్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, వ్యూహకర్త అశుతోష్ రాంకాలకు విదేశీ నిధులు అందించే సంస్థలతో సంబంధాలున్నాయని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. "వారికి అనధికారిక మార్గాల ద్వారా, దేశ వ్యతిరేక ఎన్జీఓల నుంచి, దేశంలో, విదేశాల్లో ఉన్న భారత వ్యతిరేక సంస్థల నుంచి నిధులు అందుతున్నాయని చెప్పడానికి తగిన ఆధారాలున్నాయి. అభిజీత్ దీప్కేకు అమెరికాకు చెందిన దాతల నుంచి, అశుతోష్ రాంకాకు పాకిస్థానీ రాజకీయ నాయకుల నుంచి డబ్బు అందుతోంది" అని సింగ్ వివరించారు. ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తూ బీజేపీ అధికార ప్రతినిధి తుహిన్ ఎ సిన్హా కూడా సీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. పండుగల సీజన్‌లో దేశ రాజధానిలో గందరగోళం సృష్టించేందుకే సీజేపీ ఇటీవలి నిరసనలను చేపట్టిందని ఆయన ఆరోపించారు. 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ.. "గత నెల రోజులుగా సీజేపీ ఎత్తుగడలన్నీ తిరుగుబాటును సృష్టించడానికే. పండుగ సమయంలో దేశ రాజధానిలో అరాచకాన్ని సృష్టించడమే వారి దురుద్దేశం" అని అన్నారు. సీజేపీ, కాంగ్రెస్ పార్టీ రెండూ న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకున్నాయని, రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లడం వంటి చర్యలు దీనికి నిదర్శనమని సిన్హా పేర్కొన్నారు. ఈ రాజకీయ ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీసుల క్రైమ్ బ్రాంచ్.. సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఈరోజు విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. నిషేధాజ్ఞలను ఉల్లంఘించడం, అనుమతి లేకుండా జంతర్ మంతర్‌లోకి ప్రవేశించడం, ఇతరుల ఆస్తిలోకి అతిక్రమించి వెళ్లడం వంటి ఆరోపణలపై వారిని ప్రశ్నించనున్నారు. అక్టోబర్ 10న సౌరవ్ దాస్, రాంకాలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏడాది పాటు శాంతికి భంగం కలిగించబోమని రూ. 50,000 శాంతి బాండ్‌పై సంతకం చేశాక వారిని విడుదల చేశారు. అయితే, కేవలం 72 గంటల్లోనే, అక్టోబర్ 13న వారు పోలీసు బారికేడ్లను దాటి జంతర్ మంతర్‌లోకి ప్రవేశించి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. మరోవైపు, ప్రతిపక్షాలు కేంద్రం చేస్తున్న 'విదేశీ హస్తం' ఆరోపణలను తీవ్రంగా ఖండించాయి. కర్ణాటక హోం మంత్రి ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్, ఐబీ, రా వంటి సంస్థలు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం వారి అసమర్థతను చూపిస్తోందని ఎద్దేవా చేశారు. "కాంగ్రెస్‌కు విదేశీ సంస్థల నుంచి నిధులు వస్తున్నాయని బీజేపీ చెబుతోంది, కానీ ఒక్క ఆధారం కూడా చూపలేకపోతోంది.

23న మళ్లీ మున్సిపల్ పోరు!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎన్నికల ఫలితాలు వచ్చాయి. మేయర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ ల ఎన్నిక పూర్తయింది. ఇక మిగిలింది డిప్యూటీ మేయర్, డిప్యూటీ చైర్మన్ ఎంపిక మాత్రమే. అయితే ఈసారి గతం మాదిరిగా కాకుండా ఒకే వైస్ చైర్మన్ ఉండే అవకాశం ఉంది. డిప్యూటీ మేయర్ తో పాటు వైస్ చైర్మన్ ల ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పూనేఠా విజయవాడలో అధికారికంగా విడుదల చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో పాటు మేయర్లు, చైర్ పర్సన్ లు ఓటు హక్కు వినియోగించుకుని ఈ పదవులను భర్తీ చేయనున్నారు. ఎస్ఇసి ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం.. ఈనెల 18వ తేదీ లోపు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతి నిధులకు రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటీసులు జారీచేయనున్నారు.

పరోక్ష పద్ధతిలో..

రాష్ట్రవ్యాప్తంగా 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు.. 13 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఆయా స్థానిక సంస్థల సమావేశ మందిరాల్లో ఈ నెల 23న పరోక్ష పద్ధతిలో డిప్యూటీ మేయర్లతోపాటు వైస్ చైర్మన్ లను ఎన్నుకుంటారు. అదేరోజు ఫలితాలను ప్రకటిస్తారు. ఏదైనా అనివార్య కారణాలు, సాంకేతిక సమస్యల వల్ల 23న ఎన్నిక సాధ్యం కాకపోతే మరుసటి రోజు ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు, చట్టపరమైన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్లు, కమిషనర్లకు ఎస్ఈసి ఆదేశాలు జారీ చేసింది.

టిడిపికే డిప్యూటీ మేయర్..

అయితే ఇప్పుడు అనంతపురం కార్పొరేషన్ విషయంలో ప్రధాన చర్చ నడుస్తోంది. ప్రత్యక్ష ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్ స్వల్ప తేడాతో గెలుపొందారు. అత్యధిక డివిజన్లలో మాత్రం ఎన్డీఏ కూటమి తిరుగులేని ఆదిత్యాన్ని సాధించింది. మొత్తం 62 డివిజన్లకు గాను తెలుగుదేశం పార్టీ ఒంటరిగానే ఏకంగా 30 డివిజన్లను సొంతం చేసుకుంది. మిత్రపక్షాలైన జనసేనకు ఆరు, బిజెపికి ఒక స్థానం వచ్చింది. కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉండడం.. టిడిపికి సింహభాగం కార్పొరేటర్లు ఉండడంతో డిప్యూటీ మేయర్ పదవి టిడిపి ఖాతాలో పడే అవకాశం ఉంది.

పులివెందుల ఎర్రిపల్లెలో పెట్రోల్ బాంబులతో దాడులు..

కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ తీవ్ర ఉద్రిక్తతల మధ్య సాగుతోంది. పులివెందుల నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పులివెందుల మండలం ఎర్రిపల్లెలోని పోలింగ్ బూత్ వద్ద పరిస్థితి అదుపుతప్పి, పెట్రోల్ బాంబుల దాడుల వరకు వెళ్లింది. వివరాల్లోకి వెళ్తే, ఎర్రిపల్లెలోని పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారు పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, విధుల్లో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇదే సమయంలో అక్కడున్న టీడీపీ శ్రేణులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం మొదలైంది. చూస్తుండగానే మాటల యుద్ధం ముదిరి, ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు దిగాయి. పెట్రోల్ బాంబులు, రాళ్లు విసురుకోవడంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలింగ్ కేంద్రం వద్ద భారీగా బలగాలను మోహరించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ ఘటనతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పోలింగ్‌పై ఆందోళన నెలకొంది.

కొడంగల్‌కు రూ.9 వేల కోట్ల వరాలు..

(మొదటి పేజీ తరువాయి)

చుట్టడంతోపాటు పూర్తయిన ప్రభుత్వ భవనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడు రోజుల పాటు సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించనున్నారు. నవంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే ఈ పర్యటనలో మొత్తం రూ.9,053 కోట్ల విలువైన 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. మరోవైపు రూ.46.08 కోట్ల వ్యయంతో నిర్మించిన పది ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు. పర్యటనలో మొదటి రోజైన నవంబర్ 7న హకీంపేటలో నిర్వహించే మెగా రైతుమేళా, పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో నూతన పద్ధతులు అనుసరిస్తున్న ఆదర్శ రైతులు, వ్యవసాయ రంగ నిపుణులతో నేరుగా మాట్లాడతారు. సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఆధునిక సాంకేతికత వినియోగం, వ్యవసాయాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. పారిశ్రామిక రంగానికి చెందిన ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా సమావేశమై పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుపై మాట్లాడనున్నారు. రెండో రోజు నవంబర్ 8న మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించనున్నారు. అదే రోజున లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో రూ.81 కోట్లతో నిర్మించనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. రూ.5,060 కోట్లతో చేపట్టనున్న కొత్వాల్‌గూడ-నాచారం రేడియల్ రోడ్డు-2 నిర్మాణానికి కూడా పునాది వేయనున్నారు. రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులను ప్రారంభిస్తారు. రూ.1,410 కోట్ల అంచనా వ్యయంతో 223 బీటీ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుడతారు.విద్య, ప్రజా రవాణా సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన ప్రాజెక్టులకూ ఈ పర్యటనలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. రూ.118.80 కోట్ల వ్యయంతో పది తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొంటారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక సదుపాయాలతో బస్టాండ్ల నిర్మాణాలకు పచ్చజెండా ఊపనున్నారు. వీటితోపాటు వివిధ ప్రాంతాల్లో నిర్మించిన పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాల్లోనూ పాల్గొంటారు. మూడు రోజుల పర్యటనకు చివరి రోజైన నవంబర్ 9న హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు పది జిల్లాల నుంచి దాదాపు 50 వేల మంది రైతులను సమీకరించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఈ సభలో ప్రసంగించనున్నారు. మొత్తంగా కొడంగల్ పర్యటనలో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, పారిశ్రామిక పెట్టుబడులు, రహదారుల విస్తరణ, విద్యాసంస్థల ఏర్పాటు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది.

బిజెపి తెలంగాణ మిషన్!

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు పేరు ఖరారు చేసినట్లు తెలిసింది. ఢిల్లీలో జరిగిన పార్లమెంటరీ బోర్డు సమావేశం సందర్భంగా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో రామ్ చందర్రావు అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ అధినాయకత్వం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు ఉత్తర తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి బీసీ నేతలకు అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఈ రెండు నియోజకవర్గాల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు కోసం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకునే వారి పేర్లను సేకరించింది. ఒక్కో స్థానం నుంచి నలుగురు పేర్లతో అధిష్టానానికి ఆశావహుల జాబితా పంపించారు. అందులో భాగంగా ఉత్తర తెలంగాణ పట్టభద్రుల స్థానం నుంచి బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర పార్టీ అధినాయకత్వం నిర్ణయించింది.

బీసీ నేతకు చాన్స్..

వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల స్థానం నుంచి బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర



నాయకత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. డాక్టర్ వన్నాల వెంకటరమణ తో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయుడు భిక్షం గౌడ్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. భిక్షం గౌడ్ సైతం త్వరలో బిజెపిలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు ఎమ్మెల్సీగా చేసిన అనుభవం ఉంది. అందుకే ఆయనను మరోసారి బరిలోకి దింపితే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ఖైరతాబాద్ కు గట్టి అభ్యర్థి..

ఖైరతాబాద్ ఉప ఎన్నికలకు సంబంధించి అభ్యర్థిని ఖరారు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ముందస్తుగా అభ్యర్థిని ఖరారు చేసి ప్రచారంలోకి దించితే మంచి ఫలితం ఉంటుందని అంచనా వేస్తోంది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఇంకా ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించలేదు. అయితే ఏ క్షణమైనా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న నియోజకవర్గాలను భర్తీ చేసే చాన్స్ కనిపిస్తోంది. అయితే ఇక్కడ ప్రధానంగా చింతల రామచందర్రావు బిజెపి టికెట్ ఆశిస్తున్నారు. గతంలో ఆయన ఇదే నియోజకవర్గం నుంచి గెలిచారు. తనకు చివరి అవకాశం కల్పించాలని కోరుతూ వస్తున్నారు. కానీ పార్టీ అధిష్టానం యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలని చూస్తున్నట్లు సమాచారం. చాలామంది యువ నాయకులు అక్కడ పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లో సూత్రప్రాయంగా బిజెపి హై కమాండ్ ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.


అగ్రరాజ్యంలో తెలుగు యువతి!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అగ్రరాజ్యం అమెరికాలో జరిగిన మిడ్ టర్మ్ ఎన్నికల్లో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ ఘనవిజయం సాధించింది. యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ లోని ఉభయ సభలతో పాటు పలు కీలక రాష్ట్రాల గవర్నర్ పదవులను డెమొక్రాట్లు కైవసం చేసుకున్నారు. ఇంకోవైపు అమెరికాలో ఇల్లినాయిస్ స్టేట్ సెనేట్ లో హైదరాబాద్ యువతి ఘన విజయం సాధించింది. హైదరాబాద్ మూలాలు ఉన్న 27 ఏళ్ల యువతి నబీలా సయ్యద్ గెలుపొందింది. డెమొక్రటిక్ పార్టీ నుంచి పోటీ చేసిన ఆమె ప్రత్యర్థి, రిపబ్లిక్ అండ్ పార్టీ అభ్యర్థి బార్బీ హిల్స్ను ఓడించింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఇదే హాట్ టాపిక్.

హైదరాబాద్ మూలాలు..

హైదరాబాద్ మూలాలు ఉన్న నబీలా తల్లిదండ్రులు 1980లో అమెరికాకు వచ్చి స్థిరపడ్డారు. నబీలా సయ్యద్ అమెరికాలోనే పుట్టారు. 2022లో తొలిసారిగా ఇల్లినాయిస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ గా విజయం సాధించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో కాలేజీ విద్యను పూర్తి చేసిన ఆమె.. తరువాత రాజకీయ అరంగేట్రం చేశారు. అతి చిన్న వయసులోనే ఇల్లినాయిస్ జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన యువతిగా రికార్డు నెలకొల్పారు. ఇప్పుడు ఏకంగా



స్టేట్ సెనేట్ గా భారీ విజయం సొంతం చేసుకున్నారు.

సంచలన ఇంటర్వ్యూ..

మొన్న ఆ మధ్యన ఆమె సంచలన ఇంటర్వ్యూ ఇచ్చారు. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ విజయం సాధించినప్పుడు తాను క్లాస్ రూమ్ లో కూర్చుని ఏడ్చానని ఎన్బిసి మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. మాలాంటి వాళ్లకు ఈ దేశంలో చోటు లేదు అనుకున్నానని.. నేను ఈ ప్రాంతానికి చెందిన దానినా.. అన్న అనుమానం కలిగేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ ఆవేదన నుంచి ఆమెలో కసి పెరిగింది. స్టేట్ సెనేట్ కు ఆమె ఎంపిక కావడం మాత్రం నిజంగా గొప్ప పరిణామం అని సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అవుతుంది. అగ్రరాజ్యంలో హైదరాబాద్ మూలాలు ఉన్న ఓ యువతి విజయం సాధించడం.. దేశానికి గర్వ కారణం అని సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.


పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. హర్యానాలోని కర్నాల్లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్కు సూచించారు. ఎస్ఐఆర్పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు. దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

బాణసంచా విక్రయాల్లో భద్రతా నిబంధనలు తప్పనిసరి

ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): రాబోయే దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా విక్రయాల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఆమనగల్లు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ సీపీ ఆదేశాల మేరకు ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ఎస్. వెంకటేశ్వర్లు స్థానిక బాణసంచా దుకాణాల యజమానులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన ప్రదేశాల్లో లైసెన్స్ కలిగిన దుకాణాలను మాత్రమే ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ప్రతి బాణసంచా దుకాణం వద్ద నీటి బకెట్లు, ఇసుక, అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా అందుబాటులో



ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు దుకాణాల వద్ద ధూమపానం నిషేధం బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేని, ప్రమాదకరమైన బాణసంచాను విక్రయించకూడదని హెచ్చరించారు. లైసెన్స్ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. ప్రజలంతా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితంగా దీపావళి పండుగ జరుపుకునేలా బాణసంచా వ్యాపారులు పోలీసులకు సహకరించాలని ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు కోరారు.

చిప్పలపెల్లి పీరమ్మకు ప్రముఖుల ఘన నివాళులు

నూతనకల్ క్రైమ్ మిర్రర్: క్రైమ్ మిర్రర్ దినపత్రిక మండల రిపోర్టర్ చిప్పలపెల్లి రవి మాతృమూర్తి చిప్పలపెల్లి పీరమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.ఆమె పట్ల పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తూ, పీరమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు బాశనపెల్లి మల్లయ్య మాట్లాడుతూ.. పీరమ్మ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పురం శ్రావణ్ కుమార్,కనకం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





ముక్కిడి చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణం

అధికారుల నోటీసులను లెక్కచేయని భవన యజమాని

అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు తప్పవన్న టౌన్ ప్లానింగ్ అధికారి



క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి: నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం ముక్కిడి చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవన యజమాని ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా చెరువు పరిధిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తు న్నారు. దీనిపై స్థానికులు మేడ్చల్ జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పందించిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే పనులు నిలిపివేయాలని నిర్మాణదారునికి ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ, అధికారుల ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా యజమాని గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణ పనులను కొనసాగిస్తుండటం విస్మయానికి గురిచేస్తోందనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ వివరణ అడుగగా చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాన్ని నిలిపివేయాలని రెండుసార్లు నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. నోటీసులను ఉల్లంఘించి, అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగిస్తే ఏమాత్రం ఉపేక్షిం చబోమని, త్వరలోనే అక్రమ నిర్మాణాన్ని నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని హెచ్చ రించారు. చెరువుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

వాల్మీకి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.1.50 కోట్ల నిధుల కేటాయింపు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్కు వాల్మీకి సంఘం కృతజ్ఞతలు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకి సమాజం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 కోట్ల నిధులు కేటాయించింది. ఈ మేరకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్కు తెలంగాణ రాష్ట్ర వాల్మీకి సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. వాల్మీకి సమాజ అభ్యున్నతికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచేలా ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం పట్ల వాల్మీకి సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ భవనం ద్వారా వాల్మీకి సమాజానికి సంబంధించిన సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉం టుందని పేర్కొన్నారు. వాల్మీకి సమాజ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 | శుక్రవారం | 6-11-2026

మురసు తుఫాన్ నష్టాలపై సమగ్ర అంచనాలు పక్కాగా సిద్ధం చేయాలి: కలెక్టర్ అంకిత్.

క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలి.



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 05: మురసు తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి జరిగిన నష్టాలపై సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో తుఫాన్ ప్రభావం, జరిగిన నష్టాలు, చేపట్టిన పునరుద్ధరణ చర్యలపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో నష్టాలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలను నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన నష్టాలకు సంబంధించిన పూర్తి వివరాలను శుక్రవారం లోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖల నుంచి అందిన నివేదికలను క్రోడీకరించి, సమగ్ర నివేదికను శనివారం ప్రభుత్వానికి పంపించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారి ప్రాథమిక నివేదిక ప్రకారం సుజాతనగర్ మండలంలో కూరగాయల పంటలు, దమ్మపేట మండలంలో ఆయిల్‌పామ్ పంటలకు నష్టం జరిగినట్లు వివరించారు. పంట నష్టాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పూర్తి వివరాలను సేకరించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ పరిధిలో సుమారు 100 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా, వాటిలో 35 స్తంభాలను పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో పనులకు ఆటంకం కలుగుతున్నట్లు వివరించారు. ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల వివరాలు, జీపీఎస్ కోఆర్డినేట్లతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఏడు చెరువులు దెబ్బతిన్నట్లు అధికారులు వివరించగా, వాటికి సంబంధించిన నష్టం అంచనాలను శుక్రవారం మధ్యాహ్నంలోగా సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో రహదారులు, డ్రైనేజీలకు స్వల్ప నష్టం వాటిల్లగా, ఆరు ఇళ్లు తీవ్రంగా, మరో 15 నుంచి 20 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. నష్టాల అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో వెంటనే ప్రత్యామ్నాయంగా ఏఈని నియమించాలని పంచాయతీరాజ్ ఈఈని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు జరిగిన నష్టాల వివరాలను సేకరించి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. గ్రామీణ నీటి సరఫరా పరిధిలో జూలూరుపాడు, అశ్వారావుపేట ప్రాంతాల్లో స్వల్ప నష్టం జరిగినట్లు అధికారులు వివరించారు. గండుగులపల్లి ఐపీఎస్ వద్ద విద్యుత్ సరఫరా అంతరాయం కారణంగా అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ గోడకు స్వల్ప నష్టం వాటిల్లగా, మరమ్మతు పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. జాతీయ రహదారులపై పెద్దగా నష్టం జరగలేదని, ఏర్పడిన చిన్నపాటి గుంతలను వెంటనే పూడ్చాలని కలెక్టర్ సూచించారు. ఇంట్రా పరిధిలో ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, తుఫాన్ వల్ల జరిగిన నష్టాలపై సమగ్ర వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

సంగారెడ్డి పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

13వ, 34వ వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 05: సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని చాటిచెప్పేలా పలు అభివృద్ధి పనులకు టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 13వ, 34వ వార్డుల్లో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు.13వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అదేవిధంగా 34వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్లు వీణా కిరణ్, అన్వర్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, అడ్డూ, మున్నా, రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దంత వైద్య విద్యా బోర్డు సభ్యుడిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నియామకం

దంత వైద్య విద్యా రంగంలో సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు



కొనసాగుతున్న డాక్టర్ రాజేష్ రెడ్డికి తాజాగా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డెంటల్ ఎడ్యుకేషన్ బోర్డు సభ్యుడిగా అదనపు బాధ్యతలు అప్పగించడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్): నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి జాతీయ స్థాయిలో మరో కీలక బాధ్యత లభించింది. భారత ప్రభుత్వ జాతీయ దంత వైద్య కమిషన్ (ఎన్‌డీసీ) పరిధిలోని అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డెంటల్ ఎడ్యుకేషన్ బోర్డు పార్ట్‌టైమ్ సభ్యుడిగా ఆయన నియమితులయ్యారు. దంత వైద్య విద్యా రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ నియామకం జాతీయ స్థాయిలో గుర్తింపుగా నిలిచింది. జాతీయ దంత వైద్య కమిషన్, దాని మూడు స్వయంప్రతిపత్తి బోర్డులకు పార్ట్‌టైమ్ సభ్యుల ఎంపిక ప్రక్రియను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నవంబర్ 3న జాతీయ దంత వైద్య కమిషన్ చట్టం--2023, దాని నిబంధనలకు అనుగుణంగా నిర్వహించింది. ఈ ప్రక్రియలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల తరఫున 10 మంది, రాష్ట్ర డెంటల్ కౌన్సిళ్ల తరఫున తొమ్మిది మంది సభ్యులను రెండేళ్ల పదవీకాలానికి ఎంపిక చేశారు. అదేవిధంగా జాతీయ దంత వైద్య కమిషన్ పరిధిలోని మూడు స్వయంప్రతిపత్తి బోర్డులకు కూడా పార్ట్‌టైమ్ సభ్యులను ఎంపిక చేశారు. ఇప్పటికే జాతీయ దంత వైద్య కమిషన్ సభ్యుడిగా మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి అదనపు బాధ్యతలు అప్పగించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి ప్రోత్సాహం, సహకారం అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి అంకితభావంతో నిర్వర్తిస్తూ దేశవ్యాప్తంగా దంత వైద్య విద్యా ప్రమాణాల పెంపుదలకు, వైద్య విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. దంత వైద్య విద్యలో నాణ్యమైన పాఠ్యప్రణాళిక రూపకల్పన, విద్యా విధానాల అభివృద్ధి, దంత వైద్య కళాశాలల ప్రమాణాల మెరుగుదల వంటి కీలక అంశాల్లో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన దంత ఆరోగ్య సేవలు అందేలా కృషి చేయనున్నట్లు వెల్లడించారు.జాతీయ స్థాయిలో మరో కీలక బాధ్యత చేపట్టిన డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ నియామకం నాగర్‌కర్నూల్ జిల్లాకు గర్వకారణమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూ రీ సర్వేలో తప్పులకు తావులేకుండా చూడాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

గౌతంపల్లిలో నీటిపారుదల కాల్వలకు సంబంధించిన భూ రీ సర్వే ప్రక్రియ పరిశీలన



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్): భూ రీ సర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన ప్రతి వివరాన్ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డుల్లో సమగ్రంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తెలకపల్లి మండలం గౌతంపల్లి గ్రామంలో కొనసాగుతున్న నీటిపారుదల కాల్వలకు సంబంధించిన భూ రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామంలో భూ రీ సర్వే పనుల పురోగతి, భూముల వివరాల నమోదు, రైతులకు సంబంధించిన భూ రికార్డుల స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల భూములతో పాటు ప్రభుత్వ భూములు, రైతుల నుంచి నీటిపారుదల అవసరాల కోసం స్వీకరించిన భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. సర్వే ప్రక్రియ ఎంతవరకు పూర్తయింది, ఇంకా ఎన్ని భూముల వివరాలు నమోదు చేయాల్సి ఉందనే అంశాలపై అధికారులను ఆరా తీశారు. రైతుల భూముల విస్తీర్ణం, సరిహద్దులు, భూ రికార్డుల్లో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులతో సరిపోల్చుకోవాలని సూచించారు.భూ రీ సర్వే సమయంలో రైతులకు సంబంధించిన వివరాలు స్పష్టంగా ఉండేలా చూడాలని, భూముల విస్తీర్ణం, సరిహద్దులు, యాజమాన్య వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూములకు సంబంధించి రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత రికార్డులతో సరిపోల్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల వివరాలను రైతుల భూముల వివరాలతో సమన్వయం చేసుకుంటూ సర్వే నిర్వహించాలని, భూముల వర్గీకరణలో స్పష్టత ఉండేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ భూముల వివరాలు సక్రమంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల నుంచి నీటిపారుదల అవసరాల కోసం స్వీకరించిన భూముల విస్తీర్ణం, సర్వేలో నమోదు చేసిన వివరాలు, సంబంధిత రికార్డులను కూడా కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలకు, రికార్డుల్లో నమోదైన సమాచారానికి మధ్య ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. భూ రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తూ భూ రికార్డుల నిర్వహణలో కచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయంను సందర్శించిన అమెరికన్

వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, నవంబర్ 05: మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని గురువారం అమెరికా దేశానికీ చెందిన జెఫ్ ఫ్రేమర్ (జీవటట ఖీతీఖిఎవతీ) సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి స్టేట్ టూరిజం గైడ్ జోన్నగడ్డ సాయి నాథ్ టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. . అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, దశరథ్, బద్రు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.





మృతుడి కుటుంబానికి హరికిషన్ నాయక్ ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): వెల్దండ మండల పరిధిలోని రాచూర్ తండాకు చెందిన దేవుల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరికిషన్ నాయక్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం మానవతా దృక్పథానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కిషన్, రమేష్, రవీందర్, మాజీ ఉపసర్పంచ్ చిన్న, గ్రామస్తులు కిషన్, రాజు, తిరుపతి, కిషన్, రెడ్యా నాయక్, వెంకటేష్, మణిపాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం అభివృద్ధికి సహకరిస్తా.. ఉప్పల వెంకటేష్



డైరెక్టర్ డి.శ్రీను, డి.పెద్ద మల్లయ్య, డి.కృష్ణయ్య, డి.పెద్ద జంగయ్య, మాజీ డైరెక్టర్ డి.జంగిలి, డి.మల్లేష్, డి.తిరుపతి, డి.అభిలాష్, డి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శాలివాహన సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మాజీ జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన శాలివాహన సంఘం నాయకులు గురువారం ఉప్పల వెంకటేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘానికి అవసరమైన సిమెంట్, సీకులు అందజేయాలని ఆయనను కోరారు. దీనిపై ఉప్పల వెంకటేష్ సానుకూలంగా స్పందిస్తూ సంఘానికి తప్పకుండా సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం శాలివాహన సంఘం అధ్యక్షుడిని నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ కటికల భీమమ్మ-యాదయ్య, మాజీ సర్పంచ్ మణెమ్మ-యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు మీసాల ఆంజనేయులు, శాలివాహన సంఘం అధ్యక్షుడు దుర్గాపురం వెంకటేష్, ఉపాధ్యక్షుడు దుర్గాపురం రాజు, మాజీ

జిల్లాలో 38,377 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదు

80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి.. మిగిలినవి గడువులోగా పరిష్కరిస్తాం.. కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 38,377 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోగా, సుమారు 80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని వెల్లడించారు. మిగిలిన దరఖాస్తులను సైతం నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పురోగతి, దరఖాస్తుల పరిశీలన, అర్హులైన ఓటర్ల నమోదుపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి. చెన్నయ్యతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు వివరాలు, దరఖాస్తుల పరిశీలన పురోగతిని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి కలెక్టర్ వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు మొత్తం 38,377 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. వీటిలో సుమారు 80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, మరో 1,426 దరఖాస్తులు పరిశీలనకు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా ఓటరు నమోదు వివరాలు ఇలా ఉన్నాయి...



- నాగర్‌కర్నూల్:లి 12,539 మంది నమోదు కాగా, 310 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.
- అచ్చంపేట:లి 9,329 మంది నమోదు కాగా, 128 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.
- లికొల్లాపూర్:లి 7,041 మంది నమోదు కాగా, 290 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.
- లికల్వకుర్తి:లి 9,468 మంది నమోదు కాగా, 698 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.
- మిగిలిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి, అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారులు సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర వివరాలను ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే అర్హులైన వారి దరఖాస్తులను ఆమోదిస్తున్నట్లు పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదుకు సంబంధించి నకిలీ ధ్రువపత్రం సమర్పించినట్లు వచ్చిన ఫిర్యాదును కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు అర్చన, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎన్నికల డీటీ కల్పన తదితర అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో బీఆర్ఎస్‌లోకి యువత చేరికలు


18వ వార్డులో వివిధ పార్టీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి: బొల్లం



కోదాడ, నవంబర్ 05 (క్రైమ్ మిర్రర్): కేసీఆర్ నాయకత్వంపై నమ్మకం, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, గత పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతో వివిధ పార్టీలకు చెందిన యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.కోదాడ పట్టణంలోని 18వ వార్డుకు చెందిన యువకులు వినయ్, మీసాల నాని, రాము, సతీష్, వేణు, మణికంఠ, రాకేష్, పవన్, నవీన్ తదితరులు వివిధ పార్టీలను వీడి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ, మండల స్థాయిలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని, వాటికి అనుగుణంగా పాలన అందించిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, రైతులు, పేదలు, మహిళలు, యువత సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు నిధులు నిలిచిపోయే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రానున్న ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి కృషి చేయాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



నీటి వృథాను అరికట్టేందుకు నల్లాలకు చెర్రాల ఏర్పాటు

సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో పనులు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామంలో నీటి వృథాను అరికట్టి, ప్రతి నీటి కుళాయికి చెర్రాలు ఏర్పాటు చేసే చర్యలు చేపట్టినట్లు లింగారావుపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం వెల్లడించింది. గ్రామంలోని రాజీవ్ కాలనీలో ఇప్పటివరకు చెర్రాలు లేని నల్లాలకు గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెర్రాలు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా చెర్రాలు లేని నల్లాల ఇంటి యజమానులు గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి తప్పనిసరిగా చెర్రాలు ఏర్పాటు చేసుకోవాలని పాలకవర్గం సూచించింది. నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు, తాగునీటి వృథాను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెర్రాలను ఎవరైనా తొలగించినా, ధ్వంసం చేసినా లేదా వాటి పనితీరుకు ఆటంకం కలిగించినా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018 ప్రకారం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ సహకరించి నీటి వృథాను అరికట్టాలని గ్రామపంచాయతీ పాలకవర్గం విజ్ఞప్తి చేసింది.



శభాష్.. ఎస్డీఆర్ఎఫ్!

వరద సహాయక చర్యల్లో మీ సేవలు మరువలేనివి..

సిబ్బందిని అభినందించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: భారీ వర్షాలు, వరదలతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్న వేళ ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) సిబ్బంది సేవలు మరువలేనివని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. బేతుపల్లి చెరువు ఉప్పొంగిన ప్రాంతంతో పాటు దమ్మపేట మండలంలోని పలు గ్రామాలకు వరద ముప్పు ఏర్పడిన సమయంలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది తక్షణమే స్పందించి చేపట్టిన సహాయక చర్యలను అభినందించారు.గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి పొంగులేటి సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు వద్ద పరిస్థితిని పరిశీలించారు. అనంతరం దమ్మపేట మండలంలో మల్లెపూల వాగు, ముసలిబంధం చెరువుల వద్ద గండ్లు పడిన ప్రాంతాలను సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో చూపిన తెగువకు ప్రభుత్వం తరఫున అభినందనలు తెలిపారు.

కాటేదాన్ - టీఎన్జీవోస్ హౌసింగ్ బోర్డ్ ప్రధాన రహదారిపై తీవ్రస్థాయికి చేరిన ఆక్రమణలు

రోడ్డునే ఆక్రమించి ఫెన్సింగ్‌లు, షెడ్ల నిర్మాణాలు..

ప్రజలకు నరకప్రాయంగా మారిన రాకపోకలు

ఎమ్మెల్యే నివాసానికి సమీపంలోనే కబ్జాల పర్వం.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు



గండిపేట్ : క్రైమ్ మిర్రర్: కాటేదాన్ ప్రధాన రహదారి నుంచి టీఎన్జీవోస్ కాలనీ మీదుగా హౌసింగ్ బోర్డ్ ప్రవేశ ద్వారం వరకు ఉన్న ప్రధాన రహదారి ఆక్రమణల సుడిగుండంలో చిక్కుకుంది. రోడ్డు మార్జిన్లను యథేచ్ఛగా ఆక్రమిస్తూ ఇనుప కంచెలు (ఫెన్సింగ్‌లు), రేకుల షెడ్లు, వ్యాపార డబ్బాలు వేసుకోవడంతో రాకపోకలు సాగించే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాక్షాత్తూ స్థానిక ఎమ్మెల్యే నివాస సముదాయానికి అత్యంత సమీపంలోనే రోడ్డు ఆక్రమణలు జరిగి బిర్యానీ కేంద్రాలు, ఫాస్ట్ ఫుడ్, ఫిష్ ఫ్రై, జిలేబీ, టీ కొట్లు, టెంట్ హౌస్‌లు వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కొందరు ఇళ్ల యజమానులు ఏకంగా ప్రభుత్వ రోడ్డు స్థలాన్నే అక్రమంగా వ్యాపారాలకు అద్దెకు ఇస్తూ సొమ్ము చేసుకుంటుండటంతో రహదారి పూర్తిగా కుచించుకుపోతోంది.

పాదచారులకు తప్పని నరకయాతన.. పెరిగిన ప్రమాదాల ముప్పు

కాటేదాన్ ప్రాంతం స్థానికులకు నిత్యావసరాలు, పండ్లు, కూరగాయలు కొనుగోలు చేసే ప్రధాన కేంద్రం కావడంతో నిత్యం వేలాది మంది ప్రజలు ఈ మార్గం గుండా కాలినడకన ప్రయాణిస్తుంటారు. అయితే రహదారి ఇరువైపులా వ్యాపార డబ్బాలు, షెడ్లు వెలిసిపోవడం, వాటి ముందు కొనుగోలుదారులు తమ వాహనాలను నిలపడంతో కాలిబాటలు పూర్తిగా కనుమరుగయ్యాయి. దీంతో ఉదయపు నడకకు వెళ్లే వాకర్లు, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు వేగంగా వచ్చే వాహనాల మధ్య నడిరోడ్డుపైనే నడవాల్సిన దుస్థితి దాపరించింది. రద్దీ వేళల్లో విపరీతంగా ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల ఉదాసీనతపై ప్రజల తీవ్ర ఆగ్రహం

ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకం కలుగుతున్నప్పటికీ స్థానిక జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు గానీ, ఆక్రమణలను అడ్డుకునే 'హైడ్రా' యంత్రాంగం గానీ ఈ రహదారి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై కాలనీవాసులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కళ్లముందే రోడ్డును ఆక్రమించి ఫెన్సింగ్‌లు వేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీస్తున్నారు.ఈ రహదారి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తున్నందున, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, హైడ్రా, మరియు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఉమ్మడిగా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, రోడ్డును ఆక్రమించి వేసిన షెడ్లు, ఫెన్సింగ్‌లను తొలగించి, బాటసారులకు సురక్షితమైన రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని బాధితులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 6-11-2026

రామప్ప దేవాలయానికి స్టీలు హుండీ బహూకరణ



వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, నవంబర్ 05: మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంకు చెందిన కీల ప్రదీప్ కుమార్, ఝాన్సీరాణి దంపతులు స్టీలు హుండీని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ మాట్లాడుతూ.. భక్తులు ఆలయ అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. భక్తుల సౌకర్యార్థం పదిహేను వేల రూపాయల విలువగల హుండీని బహూకరించిన దాతలకు ఈవో కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భక్తులు, దాతల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పిచికారీ ప్రారంభం



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో పశువులకు నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందుల పిచికారీ కార్యక్రమాన్ని సర్పంచ్ కాటం వెంకటేశం ప్రారంభించారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే వరి కట్టలకు ఉపయోగించే నైలాన్ దారాలను తొలగించిన తర్వాతే పశువులకు మేతగా వేయాలని పశువైద్యులు సూచించారు. దారాలు పశువుల కడుపులోకి వెళ్లి పేగులకు చుట్టుకుని ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యుడు జిల్లు ప్రశాంత్, పశువైద్యులు, రైతులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా హామీకే పరిమితమైన హైలెవల్ బ్రిడ్జి!

గుండాల--నూనెగూడెం వాగుపై వంతెన నిర్మాణం ఎప్పుడు? ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

తక్షణమే నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలి: సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-గుండాల--నూనెగూడెం గ్రామాల మధ్య వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు చేపడతారో పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడేళ్ల క్రితం రాష్ట్ర మంత్రి ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శిథిలావస్థకు చేరిన వాగుపై ఉన్న బ్రిడ్జిని టీఆర్ఎస్ మండల నాయకులు మద్దుల బాల్‌రెడ్డి, మచ్చ చెన్నారెడ్డి, స్థానిక రైతులతో కలిసి మద్దెపురం రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తే గుండాల, నూనెగూడెం గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ఈ సమస్యపై పాలకులు ఇంకా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గుండాల ప్రాంతంతో పాటు ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు, కూలీలు, విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని అమలు చేసి ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో వంగూరు అనిల్, సురిగాల యాదగిరి, ఆవుల శ్రీను, నర్సయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్య ఉద్యమం: కాశపోగు జాన్





- **వివక్షకు చరమగీతం పాడాలి.. సమాన హక్కులు సాధించాలి**
- **అభయహస్తం, ఆరోగ్య కార్డులు, ఇళ్ల స్థలాలు కల్పించాలి**
- **దళిత జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**
- **జాతీయ పురస్కారం అందుకున్న కాశపోగు జాన్‌కు ఘన సన్మానం**
- **నవంబర్ 18న డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలు**
- **తెల్ల చొక్కాలతో మహాసభలకు తరలిరావాలి**
- **జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం సమైక్య పోరాటం**
- **దళిత జర్నలిస్టులకు గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించాలి**
- **రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కాశపోగు జాన్ పిలుపు**

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 05: దళిత జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా ఉద్యమించాలని దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ పిలుపునిచ్చారు. జర్నలిజం రంగంలో దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివక్ష, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ భద్రత లేమి, సామాజికంగా ఎదురవుతున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం సమైక్య పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. దళిత జర్నలిస్టులకు సముచిత గుర్తింపు, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎం.వి. రావు ఫౌండేషన్ నుంచి జాతీయ పురస్కారం అందుకున్న దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్‌ను సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జర్నలిజం రంగానికి, దళిత జర్నలిస్టుల హక్కుల సాధనకు చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. దళిత జర్నలిస్టుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, వారి హక్కుల కోసం సంఘటితంగా పోరాడడం, సమాజంలో సమానత్వ భావనను పెంపొందించడం వంటి అంశాల్లో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో పురస్కారం అందుకోవడం ఫోరానికి, దళిత జర్నలిస్టులందరికీ గర్వకారణమని తెలిపారు. అనంతరం డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభల నిర్వహణకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. నవంబర్ 18న జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులను పెద్ద సంఖ్యలో తరలించడం, సభా ప్రాంగణంలో ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలపై చర్చించారు. మహాసభలను దళిత జర్నలిస్టుల ఐక్యతను చాటిచెప్పే వేదికగా నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణకే పరిమితం కాకుండా తమ హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కూడా సంఘటితంగా ముందుకు రావాలని అన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు అభయహస్తం ఆర్థిక భరోసా కల్పించాలని, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యా అవకాశాలు, వృత్తిపరమైన భద్రత కల్పించడంతో పాటు దళిత జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సమాజంలోని అణగారిన వర్గాల సమస్యలను ప్రజల ముందుకు తీసుకువస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న దళిత జర్నలిస్టులకు తగిన గుర్తింపు, గౌరవం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరి సమస్యను మరొకరు తమ సమస్యగా భావించి, కుల వివక్షకు వ్యతిరేకంగా, వృత్తిపరమైన హక్కుల కోసం ఐక్యంగా పోరాడినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

నవంబర్ 18న నిర్వహించనున్న డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని జాన్ పిలుపునిచ్చారు. మహాసభలకు వచ్చే జర్నలిస్టులంతా ఐక్యతకు చిహ్నంగా తెల్ల చొక్కాలు ధరించి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలను విజయవంతం చేసి దళిత జర్నలిస్టుల హక్కుల సాధన ఉద్యమానికి మరింత బలం చేకూర్చాలని కాశపోగు జాన్

కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మునిసిపల్ కౌన్సిలర్ కొండాపూర్ జగన్, డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, జిల్లా కమిటీ సభ్యులు, కళాకారులు ఎన్. దుర్గేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా కార్యాలయం ప్రారంభం:ఈ సందర్భంగా సంగారెడ్డి లత కాంప్లెక్స్‌లో దళిత జర్నలిస్టుల ఫోరం సంగారెడ్డి జిల్లా కార్యాలయాన్ని దళిత జర్నలిస్టులఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ప్రారంభించారు. జిల్లా స్థాయిలో దళిత జర్నలిస్టులను సంఘటితం చేయడం, వారి సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవడం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయడంలో జిల్లా కార్యాలయం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలి

200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ రూ. 800 ఇవ్వాలి

మేట్లకు కనీస వేతనం నిర్ణయించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలని నవంబర్ 6న కమిషనరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని, 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ రూ. 800 ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేపు ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అనేక కొత్త మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లు, నగర పంచాయతీలు ఏర్పడ్డాయని తెలిపారు. అనేక గ్రామాలను వీటిలో విలీనం చేసి పట్టణాలలో కలిపి ఈపేరుతో గ్రామాలలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనిని ప్రభుత్వం రద్దు చేసింది విమర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు పని లేక గ్రామాలు వదిలి వలసలు పని కోసం వెళుతున్నారని తెలిపారు. కొత్తగా బిజెపి ప్రభుత్వం తెచ్చిన వికసిత్ భారత్ రాంజీ చట్టంలోనైనా పట్టణ పేదలకు ఉపాధి కల్పించే ఆలోచన చేస్తారేమో అనుకుంటే పేదలకు నిరాశే మిగిలిందన్నారు. దేశవ్యాప్తంగా ఎల్ నినో కరువు కమ్ముకుంటున్నదని తక్షణమే కరువు మండలాలను ప్రకటించి విలీన గ్రామాలతో పాటు పట్టణ పేదలందరికీ వికసిత్ గ్రామ్ జి పనిని విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే 150 రోజులు పనిని కల్పిస్తామని,రూ. 300 కూలీ ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారాని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న దేని గురించి మాట్లాడటం లేదని, కొత్తగా జాబ్ కార్డులను ఇవ్వడం లేదని ఉన్న జాబ్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వమేమో ఆన్లైన్ మస్టర్, ఉదయం సాయంత్రం పని చేసే దగ్గర రెండుసార్లు ఫోటోలు పేరుతో కూలీలను వేధిస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్లో మస్టర్ వేయాలంటే 4జి లేదా 5జి ఫోన్ ఉంటేనే సాధ్యం అవుతున్నది. నెట్వర్క్ లేని దగ్గర పనిచేసిన కూడా ఫోటోలు అప్లోడ్ కావడం లేదని ఫలితంగా కూలీలకు వేతనాలు ఇస్తారనే గ్యారెంటీ లేకుండా పోయిందని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు తాగడానికి మంచినీళ్లు, మెడికల్ కిట్, సమ్మర్ అలవెన్స్ వంటివి అమలు కావడం లేదని చేసిన పనికి ఆన్లైన్ పేమెంట్ పేరుతో వారం వారం చెల్లింపులు లేకుండా పోయాయని తెలిపారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో కూలీలకు పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు పనిమీద అవగాహన కల్పించి పని చేపిస్తున్న సీనియర్ మేట్లను మరియు సాధారణ మెట్ల సర్వీసును ప్రభుత్వం గుర్తించడం లేదని తక్షణమే వారిని గుర్తించి కనీస వేతనాలను నిర్ణయించి ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనాలను పెంచాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు అనగా నవంబర్ 6న హైదరాబాద్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.

క్రీడాకారులు కఠోర సాధనతో ఉన్నత శిఖరాలకు చేరాలి

క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయి: మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: క్రీడల్లో విజయం సాధించాలంటే కఠోర సాధన, పట్టుదల, క్రమశిక్షణ ఎంతో అవసరమని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. ఫుట్‌బాల్, కబడ్డీ, క్రికెట్ క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు.క్రీడల ద్వారా సమయపాలన, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే మనస్తత్వం అలవడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతిరోజూ సాధన చేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ లభిస్తే ఉన్నత స్థాయికి ఎదిగి ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను కూడా ఫుట్‌బాల్, హాకీ క్రీడాకారుడినని పేర్కొంటూ భవిష్యత్తులో క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి మాస్టర్, కోచ్‌లు వెంకట్, రాములు, కోట్ల రమేష్, సుధాకర్, విజయభాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.

మల్లి దొంగతనం కేసును ఛేదించిన హత్నూర పోలీసులు

ముగ్గురు నిందితుల అరెస్టు.. బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 05: హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లి గ్రామంలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. మల్లి గ్రామానికి చెందిన అవుటి బసప్ప ఇంట్లో 20.09.2026న రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఇంట్లో నుంచి ఒక జత బంగారు కమ్మలు, 3 చేతి ఉంగరాలు, 2 జతల వెండి పట్టగొలుసులు, 2 కడియాలు, రూ.60,000 నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో 04.11.2026న నమ్మదగిన సమాచారం మేరకు మల్లి గ్రామ శివారులో వాహన



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.. ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను వెంబడించి పట్టుకున్నారు. విచారణలో మల్లి గ్రామంలో జరిగిన ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు వారు అంగీకరించారు. చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాలను బీదర్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. నిందితులను పవన్, తండ్రి జేరెప్ప, యాకత్పూర్; ఎం.డి. హుస్సేన్, తండ్రి ముల్తానీ, మొల్లవాలె; గుండప్ప, తండ్రి బీరప్ప, హమారాబాద్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి 7.8 గ్రాముల బంగారు ఆభరణాలు, 13.1 తులాల వెండి ఆభరణాలు, రూ.50,000 నగదు, చోరీ సొత్తు తరలించేందుకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు హత్నూర ఎస్ఐ దోమ సుజిత్ తెలిపారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ దోమ సుజిత్‌తో పాటు పోలీసు సిబ్బంది మహేష్, శ్రీకాంత్, రాజశేఖర్, సాయికిరణ్, అశోక్‌లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

కొడకంచిలో శివాలయ నిర్మాణానికి హెటిరో ల్యాబ్స్ శ్రీకారం





రూ.1.30 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ నిర్మాణం

భూమిపూజతో ఆధ్యాత్మిక శుభారంభం

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 05: జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామంలో నూతన శివాలయ నిర్మాణానికి హెటిరో ల్యాబ్స్ ఖాజిపల్లి పరిశ్రమ యాజమాన్యం ముందుకొచ్చింది. రూ.1.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి ఆధ్యాత్మిక శు భారంభం చేశారు. ప్రముఖ పరిశ్రమ యాజమాన్యం దేవాలయ నిర్మాణానికి సహకారం అందించడం పట్ల గ్రామస్థులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి సుధాకర్ రావు మాట్లాడుతూ.. శివాలయ నిర్మాణం, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ నిర్మాణాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. హెటిరో ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ కె. రవిబాబు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం పూర్తయితే కొడకంచి గ్రామానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతుందని తెలిపారు. గ్రామంలో దేవాలయ నిర్మాణానికి సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు.స్థానిక కౌన్సిలర్ వడ్డే లక్ష్మి కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధ బ్రహ్మసూత్ర శివలింగం కొడకంచి గ్రామంలో ఉండటం తమ గ్రామ అదృష్టమని పేర్కొన్నారు. ఇలాంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతంలో నూతన శివాలయం నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెటిరో ల్యాబ్స్ వైస్ ప్రెసిడెంట్ కె. రవిబాబు, సివిల్ ప్రాజెక్ట్ మేనేజర్ రామమూర్తి, సీఈఓ రామారావు, అక్షయ గుణ ఇన్‌ఫ్రా ప్రతినిధి టీవీ సుబ్బారావు, రిటైర్డ్ ఎండోమెంట్స్ స్థపతి సిద్ధాంతి రాజేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు వడ్డే లక్ష్మి కృష్ణ, ఉన్యాల శ్రీలత నాగరాజు, మాజీ సర్పంచ్ చెట్టి శివరాజు, ఉప సర్పంచ్ అభిలాష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





గుడి నిర్మాణాన్ని అడ్డుకోవడం సరికాదు: కాట శ్రీనివాస్ గౌడ్

అయ్యప్ప స్వామి ఆలయ పనులు నిలిపివేయడంపై అధికారుల తీరుపై అసహనం

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 05: గడ్డపోతారం గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులను అధికారులు నిలిపివేయడంపై కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆలయ నిర్మాణ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులు, ఆలయ నిర్వాహకులతో మాట్లాడి సమస్య వివరాలను తెలుసుకున్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కాట శ్రీనివాస్ గౌడ్.. గ్రామ ప్రజలు, భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్మాణం చేపడుతుంటే పనులను నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. గతంలో గ్రామ పంచాయతీ ఆమోదించిన తీర్మానాలు, అనుమతి పత్రాలు స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు అనవసరంగా ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. దేవాలయ నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. సంబంధిత పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తక్షణమే ఆలయ నిర్మాణ పనులు తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం

అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

నీరుడు సర్వేష్ ముదిరాజ్

గండిపేట(క్రైమ్ మిర్రర్): మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలోని బృందం శంషాబాద్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునే విధానం, అవసరమైన అర్హతలు, దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటరు నమోదుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి అర్హులైన పట్టభద్రుడి భాగస్వామ్యం ముఖ్యమని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువతీ యువకులు, ఇతర అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో చోటు సంపాదించేలా నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు .



రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్

జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ గుజరాత్‌లో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 వేడుకల్లో పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొని తిరిగి వచ్చిన ఆయనను జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు.జాతీయ సమైక్యత, సమగ్రత సందేశాన్ని చాటిచెప్పే కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమని సుందరయ్య యాదవ్ పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మందమర్రి పాత బస్టాండ్ వద్ద పోలీసుల అకస్మాత్తుగా తనిఖీలు: 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 43 ఈ-చెలాన్లు నమోదు



మందమర్రి, నవంబర్ 5 (క్రైమ్ మిర్రర్): మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో గురువారం సాయంత్రం పోలీసులు విస్తృతంగా ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో పలువురు సీఐలు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.రహదారి భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 13 మందిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేశారు. అలాగే సరైన ధృవీకరణ పత్రాలు లేకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన 43 మంది వాహనదారులపై ఈ-చెలాన్లు విధించారు.ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

నూతన పీఏసీఎస్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను ఆయా మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అందజేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య ఖర్చులు భరించలేని బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించడంలో భాగంగా ఈ చెక్కులు, పత్రాలను పంపిణీ చేశారు.అనంతరం మాడుగుల, ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి మండలాలకు ఇటీవల ప్రకటించిన నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకార సంఘాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 | శుక్రవారం | 6-11-2026

రక్షణ సాంకేతికతపై ఎంజీఐటీ విద్యార్థులకు అవగాహన



డీఆర్‌డీఎల్ ప్రయోగశాలల సందర్శన

గండిపేట(క్రైమ్ మిర్రర్): భారతదేశ రక్షణ రంగంలో జరుగుతున్న పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, స్వదేశీ పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) విద్యార్థులు గురువారం హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ (డీఆర్‌డీఎల్)ను సందర్శించారు. ఎంజీఐటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), మెకానికల్ అండ్ మెకాట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఎంఎంఈ) విభాగాల్లో మూడో సంవత్సరం చదువుతున్న 40 మంది విద్యార్థులు, నలుగురు అధ్యాపకులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఎల్‌లోని వివిధ అధునాతన ప్రయోగశాలలను సందర్శించి, రక్షణ రంగంలో శాస్త్రవేత్తలు వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రత్యేకంగా అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ యంత్రాలు, 3డీ ప్రింటింగ్ యంత్రాలు, వాటర్‌జెట్ కటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించే అవకాశం విద్యార్థులకు లభించింది. రక్షణ పరికరాల రూపకల్పన, పరిశోధన, తయారీ ప్రక్రియల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తెలుసుకున్నారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడంలో భారతీయ శాస్త్రవేత్తలు చేస్తున్న కృషి, జాతీయ భద్రతలో వారి పాత్ర, రక్షణ రంగ ఎగుమతుల ప్రాధాన్యతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఎంజీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని ఆచరణాత్మకంగా అన్వయించుకోవడానికి పారిశ్రామిక, పరిశోధనా సంస్థల సందర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరిశ్రమల సందర్శనలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన అభ్యసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ పర్యటనను ఎంజీఐటీ సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.వి. రాజినీకాంత్ సమన్వయం చేశారు. పరిశోధన, అభివృద్ధి విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎన్. ఈశ్వర ప్రసాద్ విద్యార్థులకు కలాం నివాసాలను చూపించడంతో పాటు డీఆర్‌డీఎల్‌లో తన వృత్తిపరమైన అనుభవాలు, మధుర జ్ఞాపకాలను వారితో పంచుకున్నారు. దేశ రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో పరిశోధనల ప్రాధాన్యతను ఈ సందర్శన విద్యార్థులకు తెలియజేసింది. ఈ అనుభవం భవిష్యత్తులో అధునాతన ఇంజినీరింగ్, పరిశోధన, రక్షణ సాంకేతిక రంగాల్లో కెరీర్‌ను ఎంచుకునేందుకు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చింది.



బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు గడ్డం శేఖర్ యాదవ్ ఆత్మీయ వీడ్కోలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమం ముగిసిన అనంతరం బీహార్‌కు తిరిగి వెళ్తున్న ఆర్జేడీ ప్రముఖ నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు తెలంగాణ నాయకులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్‌లు తేజస్వి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా అభినందించారు. అనంతరం బీహార్‌కు బయలుదేరిన తేజస్వి యాదవ్‌కు వీడ్కోలు పలికేందుకు గడ్డం శేఖర్ యాదవ్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి, ఆయన బీహార్ ప్రయాణం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న తేజస్వి యాదవ్‌కు తెలంగాణ నాయకులు అందించిన ఆత్మీయ స్వాగతం, వీడ్కోలు ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

డస్ట్‌బిన్లు లేకుంటే జరిమానాలే

కోకాపేటలో నో బిన్ -- నో ట్రేడ్ తనిఖీలు..

వ్యాపారులకు రూ.5 వేల జరిమానా



గండిపేట(క్రైమ్ మిర్రర్): పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వ్యాపారులపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని కోకాపేట 125వ వార్డులో గురువారం నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయని దుకాణాలపై మొత్తం రూ.5,000 జరిమానా విధించారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నియంత్రించేందుకు అధికారులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా దుకాణాలను తనిఖీ చేసి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు అవసరమైన డస్ట్‌బిన్లు ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రతి వ్యాపార సంస్థలో తప్పనిసరిగా తడి, పొడి చెత్త కోసం రెండు వేర్వేరు డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ప్రతి వార్డులో 'నో బిన్ -- నో ట్రేడ్' కార్యక్రమం కింద తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు పాటించని దుకాణాలపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు తమ దుకాణాల పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని, మున్సిపల్ పారిశుధ్య నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, వ్యాపారులు, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

శంషాబాద్ మండల అభివృద్ధికి రూ.2.75 కోట్ల నిధులు

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన



గండిపేట(క్రైమ్ మిర్రర్): గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని నాలుగు గ్రామాలు, తండాల్లో సుమారు రూ.2.75 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. పాలమకుల్, మేకల బండ తండా, పిల్లోనిగూడ, మదనపల్లి పాత తండాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు పారిశుద్ధ్య సమస్యల నుంచి ఉపశమనం కలగడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. అలాగే కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడంతో గ్రామీణ ప్రజలకు సామాజిక, శుభకార్యక్రమాల నిర్వహణకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల పనులకు నిధులు మంజూరు కావడం పట్ల ఆయా గ్రామాలు, తండాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్‌లో రాష్ట్రస్థాయికి మందమర్రి విద్యార్థి

జోనల్ స్థాయి పోటీల్లో వరుణ్ తేజ్ ప్రతిభ.. ఈ నెల 13న కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి పోటీలు

మందమర్రి నవంబర్ 5 (క్రైమ్ మిర్రర్): మందమర్రి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 8వ తరగతి చదువుతున్న కండె వరుణ్ తేజ్ బాస్కెట్‌బాల్ అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నవంబరు 4న నిర్మల్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 13న కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వరుణ్ తేజ్ పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, పీఈటీ ఎం. చిన్నక్క విద్యార్థిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.





పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తుల పంపిణీ

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి : శీలం తిరుపతిరెడ్డి



గండిపేట(క్రైమ్ మిర్రర్): మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు కార్యక్రమానికి ఊతమిచ్చేలా గగన్‌పహాడ్‌లో అర్హులైన పట్టభద్రులకు దరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు. శీలం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉండాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, పట్టభద్రులు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా వ్యక్తం చేయాలని కోరారు. చాలామంది పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన లేకపోవడంతో ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారికి సహకారం అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల యాదయ్య, విజయ్, సతీష్ యాదవ్, ఎ. రవి, రాజు రెడ్డి, హనుమంత్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే కటకటాలే..

మందమర్రిలో పోలీసుల మెరుపు తనిఖీలు..

13 డ్రంక్ అండ్ డ్రైవ్,43 ఈ-చలాను కేసులు



మందమర్రి టౌన్ నవంబర్ 05 క్రైమ్ మిర్రర్: మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు మరోసారి హెచ్చరించారు.బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 13 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి,వారి వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా సరైన వాహన పత్రాలు లేకపోవడం,హెల్మెట్ ధరించకపోవడం తదితర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 43 మంది వాహనదారులకు ఈ-చలాన్లు విధించారు.ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఆకస్మిక వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో సీఐలు,ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొకాపేట పైప్‌లైన్ రోడ్డు విస్తీర్ణం తగ్గింపుపై సానుకూల స్పందన

హెచ్‌జీసీఎల్ ఎండీ ఉపేందర్‌రెడ్డిని కలిసిన కొకాపేట నాయకులు, స్థానికులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): కొకాపేట పైప్‌లైన్ రోడ్డు విస్తరణ విషయంలో స్థానికుల విజ్ఞప్తికి సానుకూల స్పందన లభించింది. ఈ మేరకు గురువారం హెచ్‌జీసీఎల్ ఎండీ ఉపేందర్‌రెడ్డిని కొకాపేటకు చెందిన నాయకులు, స్థానిక ప్రజలు హెచ్ఎండీఏ అమీర్‌పేట కార్యాలయంలో కలిసి తమ సమస్యలను వివరించారు. కొకాపేట పైప్‌లైన్ రోడ్డు విస్తరణకు సంబంధించి గతంలో ప్రతిపాదించిన రోడ్డు వెడల్పును తగ్గించాలని వారు అధికారులను కోరారు. రోడ్డు విస్తరణ కారణంగా స్థానికంగా ఎదురయ్యే ఇబ్బందులు, ప్రజల ఆందోళనలను ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అభ్యర్థనను పరిశీలించిన ఉపేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తరణపై తగిన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు విజ్ఞప్తి చేశారు. అధికారుల సానుకూల స్పందనతో కొకాపేట ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురించాయి. ఈ సమావేశంలో కొకాపేటకు చెందిన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 6-11-2026
9

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కమిషనర్ పరిశీలన

బైరాగిగూడ ఓల్డ్ విలేజ్‌లో పర్యటించిన అధికారులు..

త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ



గండిపేటక్రైమ్ మిర్రర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం హైదర్షాకోట్ డివిజన్ (123) పరిధిలోని బైరాగిగూడ ఓల్డ్ విలేజ్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. గత నెలలో కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్యపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించి సమస్యను వివరించారు. ఈ నేపథ్యంలో స్పందించిన కమిషనర్ గురువారం సంబంధిత ఏఈ రాజేష్‌తో కలిసి బైరాగిగూడ ఓల్డ్ విలేజ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి సమస్యకు గల కారణాలను పరిశీలించి, ప్రతి సమస్యను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య కారణంగా చాలాకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు స్వయంగా వచ్చి సమస్యలను పరిశీలించడం సంతోషకరమని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు పనులను త్వరగా పూర్తి చేసి తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్, భోగాల శ్రీకాంత్, పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

బీఆర్ఎస్వీ నాయకులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని కొత్వాల్‌గూడ 119వ డివిజన్‌లో రాళ్లగూడ, సిద్ధులగుట్ట కామన్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో పలువురు పట్టభద్రులు పాల్గొని తమ ఓటరు నమోదు వివరాలను అందించారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కొత్వాల్‌గూడ 119వ డివిజన్ అధ్యక్షుడు కనకటి శివ, 119వ డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జి శేఖర్ రోవన్ తదితరులు పాల్గొన్నారు.



బియ్యం ధరలు పెంచితే చర్యలు: కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్ మండల కేంద్రంలో బియ్యం అమ్మకాల అవుట్‌లెట్ ప్రారంభం

జైపూర్ నవంబర్ 5 (క్రైమ్ మిర్రర్): ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరల కంటే ఎక్కువకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం అందించేందుకు ప్రభుత్వం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని తెలిపారు. గురువారం జైపూర్ మండల కేంద్రంలో సమత రైస్ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్‌లెట్‌ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, తహసిల్దార్ వనజ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా బియ్యం వ్యాపారులు, వర్తకులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు జరిగేలా రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ప్రత్యేక ఆకస్మిక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తనిఖీలకు వ్యాపారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.

26 కిలోల బస్తా ధరలు ఇలా..

ప్రీమియం క్వాలిటీ బీపీటీ (కొత్త బియ్యం) రూ. 1,352
స్టీమ్ రైస్ రూ. 1,482
పాత బియ్యం రూ. 1,638
హెచ్ఎంటీ (పాత రకం) రూ. 1,950
జై శ్రీరామ్ (పాత బియ్యం) రూ. 1,976

ప్రభుత్వ నిబంధనలు, నిర్ణీత ధరల ప్రకారం నాణ్యమైన బియ్యాన్ని అవుట్‌లెట్ ద్వారా విక్రయిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాచార హక్కును గ్రామస్థాయికి తీసుకెళ్తాం: పెద్దల్ల చంద్రకాంత్

జిల్లావ్యాప్తంగా కమిటీ బలోపేతానికి నూతన నియామకాలు



జైపూర్, నవంబరు 5 (క్రైమ్ మిర్రర్): సమాచార హక్కు చట్టం--2005పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేస్తామని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్ తెలిపారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల నుంచి ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని పొందేలా గ్రామ స్థాయి వరకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.కమిటీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలువురికి వివిధ హోదాల్లో బాధ్యతలు అప్పగించారు. జిల్లా అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కడారి సాయికిరణ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు చేపట్టారు. జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కడారి భార్గవ్, చెన్నూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడిగా కామెర శంకర్, మందమర్రి మండల అధ్యక్షుడిగా కడారి హరీష్, రామారావుపేట గ్రామ అధ్యక్షుడిగా ఎంబడి రమేష్, జైపూర్ మండల అధ్యక్షుడిగా అమరగొండ శివకుమార్ స్వామి, కోటపల్లి మండల అధ్యక్షుడిగా దుర్గం సతీష్, భీమారం మండల అధ్యక్షురాలిగా తేజస్వి కూర్మ, జిల్లా యువజన కన్వీనర్‌గా భూతగడ్డ రాజేష్‌కు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం తదితర అంశాలపై ప్రజలు సమాచారాన్ని తెలుసుకునే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యంలో సామాన్యులకు లభించిన కీలక అస్త్రమని పేర్కొన్నారు. అవినీతి నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కమిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులు చట్టం ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, గ్రామస్థాయిలో కమిటీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లంబాడిపల్లి సర్పంచి నాగపత్ మహేష్, తెలంగాణ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, వేముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో సింగరేణి ఉచిత వైద్య శిబిరాలు

67 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ



జైపూర్, నవంబరు 5 (క్రైమ్ మిర్రర్): సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో గురువారం జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మహిళలు, వృద్ధులు, ఇతరులు కలిపి 67 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్టీపీపీ జీఎం సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం సూచనల మేరకు ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు వ్యాధులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టేందుకు ఈ శిబిరాలు దోహదపడతాయన్నారు. గ్రామ ప్రజలంతా ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య శిబిరంలో 67 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, వారికి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు వైద్యురాలు డాక్టర్ శ్రీజ తెలిపారు.

సామాజిక భద్రత పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : ఆర్బీఐ డీజీఎం దేవి ప్రియ



క్రైమ్ మిర్రర్, కోదాడ (చిలుకూరు): బ్యాంకులు అందిస్తున్న సామాజిక భద్రత పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆర్బీఐ డీజీఎం దేవి ప్రియ అన్నారు. చిలుకూరు మండలం లోని పోలేని గూడెం గ్రామంలో గురువారం జన సురక్ష కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కేవైసీ తీసుకోవాలనీ,అలాగే సామాజిక భద్రత పథకాలు అందరూ కూడా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు .సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ బ్యాంకులందిస్తున్న వివిధ రకాల పథకాలు అన్నిటిని కూడా ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఆరోగ్య సమస్యలతో చనిపోయిన పోలేని గూడెం గ్రామానికి చెందిన తిరగమల్ల కళావతి,కొండాపురం గ్రామానికి చెందిన పిల్లుట్ల నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులైన తిరగమల్ల వెంకటేశ్వర్లు,పిల్లట్ల లక్ష్మీ కు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా రెండు లక్షల బీమా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , ఆర్బీఐ ఎంజీఎం చిరంజీవి, సూర్యాపేట ఎల్డీఎం నాగ వెంకటప్రసాద్ , ఆర్బివో ఎఫ్ ఐ మేనేజర్ మూర్తి ఎస్బిఐ బేతవోలు మేనేజర్ లాల్ సింగ్ , విడ్స్ సీసీ నాగరాజు , కోదాడ మునగాల వివిధ బ్యాంకు మేనేజర్లు, గ్రామ సర్పంచ్ లు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ సతీష్, అశోక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణపై అవగాహన కార్యక్రమం



థార్ గ్యాంగ్ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అనుమానితుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలి

హుజూర్‌నగర్ ఎస్ఐ నరేష్

క్రైమ్ మిర్రర్ , ?హుజూర్ నగర్: మిర్యాలగూడ ప్రాంతంలో దొంగతనాలకు పాల్పడే థార్ గ్యాంగ్ సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో హుజూర్ నగర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు తమ ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఉందన్న అంచనాతో పట్టణం ,పరిసర గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు.?హుజూర్ నగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ (మైక్ ప్రచారం) ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, కొత్త వ్యక్తుల సంచారం గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దొంగతనాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు.ఇళ్లకు తగిన భద్రతా తాళాలు అమర్చుకోవడం.?రాత్రి వేళల్లో ఆరుబయట అమర్చిన వెలుగునిచ్చే లైట్లను ఆన్ చేయడం.?పరిచయం లేని వ్యక్తులు లేదా అనుమానిత ముఠాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ 100 నెంబర్‌కు గానీ సమాచారం ఇవ్వడం. ?ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు నిరంతరం నిఘా ఉంచామని, సత్వర చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు.

ఒకే రోజు రెండు ప్రమాదాలు ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకూడదు: గోలి నరేష్



చిట్యాల క్రైమ్ మిర్రర్: ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రయాణిస్తున్న కారుకు తృటిలో ప్రమాదం తప్పింది. వీరేశం ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి మరో కారు ఢీకొట్టడంతో, ఆయన కారు ముందు వెళ్తున్న ఎస్కార్ట్ వాహనాన్ని ఢీకొట్టింది. నకిరేకల్ నుంచి చిన్నకాపర్తికి వెళ్తుండగా కట్టంగూరు మండలం అన్నారం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారు పాక్షికంగా ధ్వంసమైంది. ఒకే రోజు వరుసగా రెండు ప్రమాదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని రజక కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోలి నరేష్ అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శుక్రవారం 6-11-2026


అమనగల్ సింగిల్ విండో చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్‌లో టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్): అమనగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సింగిల్ విండో చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుగంటి శంకర్, పట్టణ అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ నూతన చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి సత్కారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గూడూరు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆసక్తితో యూత్ కాంగ్రెస్ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీకి అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి చేసి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.అదేవిధంగా కడ్తాల్ గ్రామ వార్డు సభ్యుడిగా, ఉపసర్పంచ్‌గా, ఎంపీటీసీగా వివిధ హోదాల్లో పనిచేస్తూ ప్రజలకు విశేష



సేవలందించారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలోనూ తెలంగాణ సాధన కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. కడ్తాల్ గ్రామాన్ని రంగారెడ్డి జిల్లాలో కలిపే విషయంలో, అలాగే కడ్తాల్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయించడంలో తనకున్న రాజకీయ అనుభవం, పరిచయాలతో కీలక పాత్ర పోషించారని వివరించారు.బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే నాయకుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అని నాయకులు ప్రశంసించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన ఆయనకు సింగిల్ విండో చైర్మన్ బాధ్యతలు అప్పగించడం హర్షణీయమన్నారు. ఈ నియామకంతో రైతులకు, సహకార సంఘ సభ్యులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సంక్షేమానికి, సహకార రంగ అభివృద్ధికి గూడూరు శ్రీనివాస్ రెడ్డి కృషి చేయాలని ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా నూతన చైర్మన్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ రాయికంటి భిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, ఎండోమెంట్ డైరెక్టర్ యాదయ్య, వార్డు సభ్యులు మల్లయ్య, మంకి మహేష్, ముత్తి కృష్ణ, జాంగిర్ బాబా, కర్రోల రమేష్, కృష్ణవేణి, రాజు గౌడ్, జగన్ గౌడ్, మోతిలాల్, శివ, గురిగళ్ళ లక్ష్మయ్య, ఎస్సీ సెల్ నాయకుడు రామకృష్ణ, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు మంకి శ్రీను, బుచ్చయ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, భరత్ యాదవ్, సత్యం, సాయిలు, రమేష్, రామకృష్ణ, శ్రీకాంత్, గంజి చంద్రశేఖర్, మహేష్, నరేష్, బాబు, సేవ్య తదితరులు పాల్గొన్నారు.


అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి!

194 ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించాలి

మున్సిపాలిటీలో సమగ్ర సర్వే చేపట్టి వార్డుల వారీగా లాటరీ నిర్వహించాలి

ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబరు 5: డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో రాజకీయ జోక్యానికి తావులేకుండా నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించాలని కోరుతూ గురువారం మిర్యాలగూడలో ఆందోళన చేపట్టారు. పట్టణ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్డికాలనీలోని పార్టీ కార్యాలయంలో సమావేశమైన నాయకులు, అనంతరం నిర్వాసితులతో కలిసి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ ఎస్.రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో, అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కృషితో మిర్యాలగూడ మున్సిపాలిటీకి 565 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 40 ఇళ్లను భూనిర్వాసితులకు కేటాయించగా, మిగిలిన ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించి, వార్డుల వారీగా



సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.అయితే 194 ఇళ్లకు సంబంధించి ఎంపికైన వారికి అర్హత లేదనే కారణంతో పట్టాలు ఇవ్వలేదని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా, సమగ్ర సర్వే నిర్వహించకుండానే ఇళ్ల కేటాయింపులు చేపట్టడం సరికాదన్నారు. ఒక వార్డుకు చెందిన వారికి మరో వార్డులో ఇళ్లు కేటాయించడం, మున్సిపాలిటీ పరిధిలో నివసించని మండలాల వారికి పట్టణంలో ఇళ్లు కేటాయించడం సమంజసం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.భూములు, ఇళ్లు కోల్పోయిన గుమాస్తాల కాలనీ, గుబిలి కాలనీలకు గతంలో ఇచ్చిన 40 ఇళ్ల హామీలో మిగిలిన ఏడుగురికి కూడా న్యాయం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 194 ఇళ్లకు తిరిగి దరఖాస్తులు స్వీకరించి, మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అర్హులను గుర్తించిన అనంతరం వార్డుల వారీగా ప్రజల సమక్షంలో



పారదర్శకంగా లాటరీ నిర్వహించి ఇళ్లు కేటాయించాలని ఆర్డీఓను కోరినట్లు తెలిపారు.డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో అక్రమాలకు, రాజకీయ జోక్యానికి తావులేకుండా నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలోఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండీ ఇలియాస్‌ఖాన్, ఎండీ మగ్దుంపాషా, పెద్ది శ్రీనివాసగౌడ్, ఎండీ మాజీద్, పద్మశెట్టి లక్ష్మి, కోటేశ్వరరావు, దైద సత్యం, బంటు శ్రీనివాస్, పునాటి లక్ష్మీనారాయణ, పాలరపు సత్యనారాయణ, జీడీఆర్ జానీ, సాధినేని శ్రీనివాసరావు, సందేషి రజిని, అంజన్‌రాజు, పెండ్యాల పద్మ, కోదాటి రమా, గడ్డం దీపిక, విజయ్, గుడిసె జానకమ్మ, దుర్గాప్రసాద్, తిరుమలగిరి వజ్రం, లావూరి అరుణ, సుధాకర్, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత, కిరణ్, యర్రమళ్ల దినేష్, మర్రి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ విద్యుత్ పునరుద్ధరణలో తెలంగాణ సిబ్బంది సేవలు భేష్!

తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు, కార్మికులను అభినందించిన ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ సూర్యప్రకాష్

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబర్ 5: తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించడంలో తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు అందించిన సేవలు అభినందనీ యమని ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి. సూర్యప్రకాష్ ప్రశంసించారు.ఆంధ్రప్రదేశ్‌లో అర్నబ్ తుఫాను ప్రభావంతో పలు విద్యుత్ డివిజన్లలో వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ముఖ్యంగా నర్సాపూర్ డివిజన్ పరిధిలోని మొగల్తూరు సెక్షన్‌లో విద్యుత్ స్తంభాలు, లైన్లు నేలకొరిగాయి. దీంతో పలు గ్రామాలు, పట్టణాల్లో రోజుల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రాష్ట్రంలోని వివిధ సర్కిళ్ల నుంచి విద్యుత్ సిబ్బందిని సహాయక చర్యల కోసం ఏపీకి పంపించారు. నర్సాపూర్ డివిజన్‌లో స్థానిక ఏడీఈ రాజీవ్, లైన్‌మెన్ సుధీర్‌తో కలిసి తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు పునరుద్ధరణ పనుల్లో చురుగ్గా పాల్గొన్నారు.పనుల పురోగతిని పరిశీలించేందుకు ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి. సూర్యప్రకాష్‌తో పాటు సీజీఎం, జీఎం క్షేత్రస్థాయిలో పర్యటించారు. తుఫానుకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న లైన్లను పరిశీలించి పునరుద్ధరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ డివిజన్ పరిధిలో 33 కేవీ, 11 కేవీ, ఎల్‌టీ లైన్లకు సంబంధించిన సుమారు వెయ్యి విద్యుత్ స్తంభాలు తుఫాను ధాటికి విరిగిపడినట్లు అధికారులు వెల్లడించారు. వాటి స్థానంలో



కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తూ, విద్యుత్ లైన్లను పునరుద్ధరించి ఆయా గ్రామాలు, పట్టణాలకు అదే రోజు సరఫరా అందేలా సిబ్బంది శ్రమిస్తున్నారు. వేగవంతమైన పనులతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ, నల్గొండ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ అమరారపు శ్రీనివాస్, మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, ఏఈలు వినోద్ కుమార్, రవీందర్ రెడ్డి, వీరభద్రం, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ మారం శ్రీనివాస్‌తో పాటు విద్యుత్ కార్మికులు, సిబ్బంది చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఆపత్కాలంలో రాష్ట్రాల మధ్య సమన్వయంతో పనిచేయడం, ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తొలగించేందుకు సిబ్బంది చూపిన అంకితభావం ప్రశంసనీ యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు ఎల్లయ్యచారి, బిక్షమయ్య, జలంధర్, సతీష్, వెంకటరత్నం, సిబ్బంది వెంకన్న, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


కల్వకుర్తి సింగిల్ విండో చైర్మన్‌గా పురం హరిశ్వర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సింగిల్ విండో చైర్మన్‌గా పురం హరీశ్వర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమానికి, సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పురం హరీశ్వర్ రెడ్డి కి పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుంది : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం, చిన్న కాపర్తి, అరేగూడం, పెద్దకాపర్తి, గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ నాయకుల చొరవతో గ్రామంలోని సమస్యలు పరిష్కారం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కోడూరు మండలంలోని మేడిపల్లి కలాన్ గ్రామంలోని ఎస్సీ కాలనీలోని సమస్యలను ఎమ్మార్పీఎస్ నాయకుల చొరవతో పరిష్కరించడం జరిగింది. ఎస్సీ కాలంలోని సమస్యలను పంచాయతీ కార్యదర్శి పావని ఉపసర్పంచి రాకేష్ దృష్టికి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఏసు మాదిగ తీసుకువెళ్లడం జరిగింది. వారు వెంబడే స్పందించి ఎస్సీ కాలేజీలో ఉన్న సమస్యలైనా మురుగు కాలువలు రోడ్లు నీటి సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. అలాగే ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి బావి బోరింగ్ లను ప్రిపేర్ చేయాలని వారికి వివరించారు. దీనిపై గ్రామ సర్పంచ్ పల్లవి రాజు దృష్టికి తీసుకు వెళ్తామని పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి యేసు మాదిగ, సైదుపల్లి రవికుమార్, సిద్ధలూరు శశిధర్, దోసాడు పెంటమ్మ, ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.